ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 318 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 26 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం

**మోదీ గొప్ప స్నేహితుడన్న నెతన్యాహు**

**ఉగ్రవాదానికి పూర్తి వ్యతిరేకమన్న ప్రధాని మోదీ**

**భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని వెల్లడి**

**ఉగ్రవాదం విషయంలో ఎవరైనా ద్వంద్వ వైఖరి విడనాడాలని సూచన**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఇజ్రాయెల్ పార్లమెంటులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు హామీ ఇచ్చారు. మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి తాము పూర్తి వ్యతిరేకమని, భారత్ దశాబ్దాలుగా ఈ సమస్యతో ఇబ్బందిపడుతోందని అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి ప్రధానిని తానేనని, దీనిని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించే పరిస్థితి లేదని అన్నారు. హమాస్ దాడి చేసి పౌరులను చంపడం దారుణమని అన్నారు. ఇజ్రాయెల్‌కు అనేక అంశాల్లో భారత్ అండగా నిలుస్తోందని మోదీ తెలిపారు. హమాస్ దాడుల తర్వాత మీ బాధలను భారత్ పంచుకుందని అన్నారు. ఉనికి కోసం యూదులు చాలా ..మిగతా 2లో

# ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

**రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్ మరియు ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.అలాగే రెండవ విడతలో శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయం లో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు."ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని ..మిగతా 2లో



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో**

# శంతను నారాయణ్ సమావేశం

**ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి,**

**కొత్త అవకాశాలపై చర్చ**

**ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ**

**రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.



**ప్రేమ విఫలమై.. యూట్యూబర్**

# కోమలి ఆత్మహత్య

3




3

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్**

# పదవీకాలం పొడిగింపు

కె.శ్రీనివాస్ రెడ్డి ని కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు


**ఇజ్రాయెల్ పార్లమెంటులో**

# ప్రధాని మోదీ ప్రసంగం

**ఉగ్రవాదానికి పూర్తి వ్యతిరేకమన్న ప్రధాని మోదీ**


**భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని వెల్లడి**

**ఉగ్రవాదం విషయంలో ఎవరైనా ద్వంద్వ వైఖరి విడనాడాలని సూచన**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఇజ్రాయెల్ పార్లమెంటులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు హామీ ఇచ్చారు. మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి తాము పూర్తి వ్యతిరేకమని, భారత్ దశాబ్దాలుగా ఈ సమస్యతో ఇబ్బందిపడుతోందని అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి ప్రధానిని తానేనని, దీనిని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించే పరిస్థితి లేదని అన్నారు. హమాస్ దాడి చేసి పౌరులను చంపడం దారుణమని అన్నారు. ఇజ్రాయెల్‌కు అనేక అంశాల్లో భారత్ అండగా నిలుస్తోందని మోదీ తెలిపారు. హమాస్ దాడుల తర్వాత మీ బాధలను భారత్ పంచుకుందని అన్నారు. ఉనికి కోసం యూదులు చాలా కష్టపడ్డారని పేర్కొన్నారు. ఉగ్రవాదం విషయంలో ఏ దేశమైనా ద్వంద్వ వైఖరిని విడనాడాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధమని, ..మిగతా 2లో




**ఎన్‌సీఈఆర్టీలో న్యాయవ్యవస్థలో**

# అవినీతి పాఠ్యాంశం

**స్పందించిన కేంద్రం**

**8వ తరగతి పాఠ్యాంశంగా న్యాయవ్యవస్థలోని అవినీతి అంశం**

**తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు**

**ఈ పాఠ్యాంశాన్ని తొలగిస్తామని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఎన్‌సీఈఆర్టీ 8వ తరగతి పాఠ్యాంశంలో ప్రవేశపెట్టిన న్యాయ వ్యవస్థలోని వివిధ స్థాయిలలో అవినీతి అంశాన్ని తొలగిస్తామని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ అంశాన్ని పాఠ్య పుస్తకంలో ప్రవేశ పెట్టడంపై భారత ..మిగతా 2లో

# ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం

మొదటి పేజీ తరువాయి...

కష్టపడ్డారని పేర్కొన్నారు. ఉగ్రవాదం విషయంలో ఏ దేశమైనా ద్వంద్వ వైఖరిని విడనాడాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధమని, తాము శాంతిని కోరుకునే వాళ్లమని అన్నారు. ఇజ్రాయెల్ అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తాము మరిచిపోలేమని అన్నారు. యూదులు ఉనికి కోసం అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. రక్షణ, భద్రత విషయంలో రెండు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఇజ్రాయెల్ సాయంతో భారత్ వ్యవసాయ రంగంలో సరికొత్త మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన అనంతరం ఆ దేశ ప్రధాని నెతన్యాహు మాట్లాడారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన ఎంతో సంతోషకరమని, ప్రపంచ దేశాల్లో మోదీ గొప్ప నాయకుడని ప్రశంసించారు. తనకు మోదీ స్నేహితుడికంటే ఎక్కువ అన్నారు. మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. అనేక సమయాల్లో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా నిలబడిందని గుర్తు చేసుకున్నారు.



## యూట్యూబర్ అన్వేష్‌పై
# లుకౌట్ నోటీసులు

### విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**



యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉ పయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఈూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

# ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

### పరీక్షా కేంద్రానికి అనుమతించని అధికారులు

### కన్నీరు పెట్టుకున్న విద్యార్థిని శరణ్య

**రాజన్నసిరిసిల్ల, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

### కడియం, దానంలపై తుది విచారణ

### 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

## హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు
# ఏం సంబంధం

### జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా

### బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా

### మీడియా చాట్‌లో లోకేశ్

**అమరావతి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**




బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి? క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు.జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు.చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాంలో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేనీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థులమేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీలో రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## విరోష్ జంటకు
# ప్రధాని శుభాకాంక్షలు

### విషెష్ చెబుతూ మోడీ లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉ దయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరుకానున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోదీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శు భాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచించారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## ప్రజలకు
# గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

## ఇజ్రాయెల్ పార్లమెంటులో
# ప్రధాని మోదీ ప్రసంగం

మొదటి పేజీ తరువాయి...

తాము శాంతిని కోరుకునే వాళ్లమని అన్నారు. ఇజ్రాయెల్ అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తాము మరిచిపోలేమని అన్నారు. యూదులు ఉనికి కోసం అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. రక్షణ, భద్రత విషయంలో రెండు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఇజ్రాయెల్ సాయంతో భారత్ వ్యవసాయ రంగంలో సరికొత్త మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన అనంతరం ఆ దేశ ప్రధాని నెతన్యాహు మాట్లాడారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన ఎంతో సంతోషకరమని, ప్రపంచ దేశాల్లో మోదీ గొప్ప నాయకుడని ప్రశంసించారు. తనకు మోదీ స్నేహితుడికంటే ఎక్కువ అన్నారు. మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. అనేక సమయాల్లో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా నిలబడిందని గుర్తు చేసుకున్నారు.

## ఎన్‌సీఈఆర్టీలో న్యాయవ్యవస్థలో
# అవినీతి పాఠ్యాంశం

మొదటి పేజీ తరువాయి...

అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. వివాదాస్పద అంశాలను తొలగించాలని నిర్ణయించినట్లు వెల్లడించాయి. ఇలాంటి అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డాయి. అలాంటి అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చడం సముచితం కాదని, స్ఫూర్తిదాయక అంశాలు పొందుపరచవలసి ఉండాల్సిందని ఆ వర్గాలు తెలిపాయి. “ఇది సరైనది కాదు మరియు సముచితం కాదు“ అని మాజీ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌ని ఉటంకిస్తూ వెల్లడించాయి. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి కూడా దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. 8వ తరగతి విద్యార్థులకు న్యాయవ్యవస్థలో అవినీతి గురించి ఎన్‌సీఈఆర్టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పరిణామం అందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయ వ్యవస్థ పటిష్ఠతకు భంగం కలిగించే చర్యలను సహించబోమని సుప్రీంకోర్టు పేర్కొంది.

## ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం

### బిష్ణోయ్ లీగల్ టీమ్‌పై కాల్పులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై అవగాహన సదస్సు




శిక్షణ లో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్ లను అందచేసిన శాస్త్రవేత్తలు



శిక్షణలో పాల్గొన్న మహిళలు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తు పాల ఉత్పతు బిలపై ఆధారపడి జీవించే ఎస్సీ ఎస్టీ యువత, మహిళలకు బుధవారం నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో రాజేంద్రనగర్ లోని పశువైద్య కళాశాలలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాల ఉత్పత్తులతో పశువుల పెంపకం దారులు అధిక లాభాలు పొందేడం ఎలా అనే అంశంపై ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా పాల ఉత్పత్తిదారులు అధిక లాభాలు పొందుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అవగాహన కల్పించారు. రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ లైవ్ స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి, నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ బర్భుద్దే లు పాల్గొని ఎస్సీ ఎస్టీ పాల ఉత్పత్తి దారులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డాక్టర్ స్వామి జగదీశ్, డాక్టర్ సాహిత్యరాణి, డాక్టర్ స్నేహ ప్రియ లు కోవా, కలాకన్, పన్నీర్, చన్నా, రసగుల్ల, రసమలే, బాసందీ, మజ్జిగ లస్సీ, ఫ్లేవర్డ్ మిల్క్, వే డ్రింక్ వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సత్యనారాయణ, కరుణాకర్ లు పాల్గొన్నారు.




అవగాహన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, కంపెనీల ప్రతినిధులు

## మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్‌ను ప్రమోట్ చేయడానికి అవగాహన ఒప్పందం

**బుద్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ టెక్నాలజీ ని పెద్ద ఉత్తున ప్రమోట్ చేయడానికి రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), అగ్రి ఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ తో కలసి బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరు సంస్థల కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లను అభినందిస్తున్న ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే

## ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుళ్లు

**బుద్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు సైబరాబాద్ లో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2026 లో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన జటావత్ అశోక్ రెండు బంగారు, రెండు కాంస్య పతకాలు సాదించారు. మూడవత్ అనిల్ అనే కానిస్టేబుల్ రెండు బంగారు పతకాలు, ఒక కాంస్యం, ఒక రజతం పధకాలు గెలుపొందారు. వారిద్దరిని రాజేంద్రనగర్ ట్రాఫిక్ విభాగం డీసీపీ రాహుల్ హెగ్గె బుధవారం సన్మానించి అభినందించారు.




రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్

## నేటి నుంచి మూడు రోజుల పాటు మొక్కల ఆరోగ్యం.. నిర్వాహణ పై జాతీయ సదస్సు

**బుద్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఇన్నోవేషన్స్ ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ ఫర్ రెసిలెంట్ అగ్రికల్చర్ అగ్రి ఎగుమతి ప్రమోషన్ అనే అంశామై ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు రాజేం ద్రనగర్ లోని ఎన్ఐపీమెచ్ఎం లో జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. అందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం), ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, (పీపీఏఐ), ఎంటమాలజీకల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐ), ఇండియన్ ఎకలాజికల్ సోసైటీ (ఐఈఎస్), ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికర్చర్ ఇంజనీర్స్ (ఐఎస్ఏఈ), ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ ( ఐపీఎస్) లు కలసి సంయుక్తంగా ఈ జాతీయ సెమినార్ ను నిర్వహించ నున్నారు. ఈ సదస్సులో సమగ్ర మొక్కల ఆరోగ్య నిర్వాహణ వ్యూహాలు, వాతావరణ, స్థిర వ్యవసాయం, మొక్కల ఆరోగ్యంలో అధునాతన సాంకేతిక ఆవిష్కరణలు, మొక్కల బయోసెక్యూరిటీ, క్వారంటైన్ మంరియు భారత దేశ వ్యవసాయ ఎగుమతుల వాణిజ్య, సురక్షిత వ్యూహాలు, మొక్కల ఆరోగ్య నిర్వాహణ లో భవిష్యత్తు విదానాన్ని చర్చిస్తారు. ఈ కార్యక్రమంలో మొక్కల ఆరోగ్య ఆవిష్కరణ ప్రదర్శన లు కూడా ఉంటాయని సదస్సు ప్రెస్ అండ్ పబ్లిసిటీ కన్వీనర్ డాక్టర్ ఎం జయదేవి తెలిపారు.

## 60 గోవులను జియాగూడలోని కామధేను గోశాలకు తరలింపు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 24 సాయంత్రం అక్రమంగా ఓ భారీ × కంటైనర్ లో కబేళా కు తరలిస్తున్న 60 గోవులను కాపాడి జియాగూడ లో గల కామధేను గోశాల కు తరలించినట్లు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు. గోవులను తరలిస్తున్న కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే సమయంలో గోవులను తరలిస్తున్న కంటైనర్ ను ఆరాంఘర్ చౌరస్తాలో ఆపి కంటైనర్ అద్దాలను ధ్వంసం చేసిన గో రక్షక్ దళ్ కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు.

## శంషాబాద్ ప్రస్తుత పీహెచ్సీని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

### మెరుగైన వైద్య సదుపాయాలకు దోహదం

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**

ప్రజల సౌకర్యార్థం ముప్పై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి అందుబాటులోకి తేవాలన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని,అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం,పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ పరిమిత సదుపాయాలతో ఉన్నందున,స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,దీనిని మారిస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించి,నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు,ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ప్రేమ విఫలమై.. యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

**మణికొండ,ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**




మణికొండ చిత్రపురి కాలనీలో బుధవారం విషాదం చోటుచేసుకుంది.ప్రేమ విఫలమై యూట్యూబర్ కోమలి (21)తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది.రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం..విశాఖపట్నంకు చెందిన కోమలి హైదరాబాద్‌లో బీఎస్సీ డిగ్రీ చదువుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలోని ఎస్ఐజీలో బంధువుల వద్ద ఉంటోంది.విశాఖపట్నంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,మరో యూట్యూబర్ అయిన నిఖిల్ రెడ్డితో మూడేళ్లుగా కోమలి ప్రేమలో ఉందని పోలీసులు తెలిపారు.నిఖిల్ ఆమెను దూరం పెట్టాడు.బ్రేకప్ బాధతో ఆమె తీవ్ర మనస్థాపం చెందింది.దాదాపు ఆరు నెలల క్రితమే కోమలి ఓసారి ఆత్మహత్యకు ప్రయత్నించింది.కానీ ఆమె బంధువులు జోక్యం చేసుకుని ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఇటీవల,ఈ జంటకు వివాహం విషయంలో వివాదం తలెత్తిందని తెలుస్తోంది.సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోమలి చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది.యూట్యూబ్ వీడియోలు చేస్తూ కోమలి యూట్యూబర్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది.కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవీకాలం పొడిగింపు

### కె.శ్రీనివాస్ రెడ్డి ని కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం) :**



తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీని వాస్ రెడ్డి పదవీ కాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ బుధవారం అధికారిక ఉత్తర్వులు వెలు వడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక 2024 ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కె.శ్రీనివాస్ రెడ్డి నియమి తులైన విషయం తెలిసిందే. జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం ఆయన మరో రెండేళ్ల పాటు (2028 ఫిబ్రవరి 25 వరకు) తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రెడిటే షన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్స్, ఇతర సంక్షేమ పథకాల అమలులో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.


# రాజేంద్రనగర్‌లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**బుద్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం):**


రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఇంటర్ ప్రధమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో 16 పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాశారు. మొదటి రోజు 6,200 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 32 మంది విద్యార్థులు గౌరాహజరు అయ్యారు. హైదర్ గూడ లోని ఓ పరీక్షా కేంద్రం బయట అపరిశుభ్రమైన వాతావారణం ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మురుగునీటి మధ్యలోనే విద్యార్థులు నడుచుకుంటు పరీక్షా కేంద్రంలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు అసహనానికి గురైనారు. కళాశాల వద్ద దుర్వాసన వస్తుందని వాపోయారు.

**రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 385 మంది విద్యార్థుల హాజరు :**

రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి రోజు 408 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 23 మంది గౌరాహజరు అయ్యారు. 385 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు.



హైదర్ గూడ లో ఇంటర్ పరీక్ష కేంద్రం పక్కనే అపరిశుభ్రమైన వాతావరణం



ఇంటర్ పరీక్షల కు హాజరైన విద్యార్థిని

**ఇంటర్ పరీక్షలకు రాజేంద్రనగర్ కస్టోడియన్ లు :**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 16 ఇంటర్ పరీక్షా కేంద్రాలకు కస్టోడియన్ లుగా ఎన్ రామ క్రిష్ణ (ఇబ్రహీంపట్నం తెలుగు లెక్టరర్), శ్యాంసుందర్ ( రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల), శేషాద్రి (చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల) లెక్షరర్లు వ్యవహరించారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు

### జిపి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

### బతుకమ్మ కుంట నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**



డీపీవోకు వినతిపత్రం ఇస్తున్న జీపీ కార్మికులు

గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలనుఎ తీస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ విధానం వెంటనే రద్దు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి అసెంబ్లీ ముట్టడిస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు )జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటనుండి కలెక్టరేట్ వరకు వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కార్యక్రమం మూడు గంటల పాటు కలెక్టరేట్ దద్దరిల్లెల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ఓరెత్తించారు. స్థానిక పోలీస్ అధికారులు జోక్యం చేసుకోని ఇన్చార్జ్ డిపిఓ వసంతని కలెక్టరేట్ ధర్నా వద్దకు పిలిపించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపిఓ వసంత కు నాయకులు అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ధర్నా కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం అధ్యక్షత అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వలన గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, నైపుణ్యం లేని పనులు చేయించడంతో ఇప్పటికే సుమారు 300 మందికి పైగా ప్రమాదాలకు గురై గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని చెల్లించడం లేదన్నారు. వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ అవసరాల మేరకు తీసుకున్న గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఆన్లైన్లో నమోదు చేయకుండా వేతనాలు చెల్లించకుండా వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో జీవో నెంబర్ 51 సవరణ అల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని పైన తీర్మానం చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలని రెండో పిఆర్సి లో గుర్తించి కలిసావేతను నెలకు 26,000 చెల్లించాలన్నారు. ప్రమాదాలలో మరణించిన కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ యాదవ్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా, మండల నాయకులు నారోజు రామచంద్రం, పి. మల్లేష్, యు.రాజేష్, టీ. యాకుబ్, సంగీ కరుణాకర్, ఎన్.యాకన్న, జి.రతన్ సింగ్, కే.శ్రీనివాస్, ప్రభాకర్, నవీన్, జగన్, పి.సుదర్శన్, ఎస్. వెంకన్న, వెంకట్ రెడ్డి, రాజ్ కుమార్, ఈ.మహేందర్,ఆంజనేయులు, జిల్లా లోని 12 మండలాల చెందిన వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వం కలిసిన బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ లో భాగమైన.... నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా నియమించబడిన గుమ్మల శ్రీజన ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలోని సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై అలాగే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా కూలంకుషంగా చర్చించారు. కూకట్ పల్లి కూడలి వద్ద రానున్న ఫ్లై ఓవర్... చెరువుల సుందరీకరణ... జే ఎన్ టీ యూ వద్ద రోడ్డు విస్తరణ మరియూ ఫ్లై ఓవర్ ప్రణాళికలు అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. సమావేశం అనంతరం కమిషనర్ గారు మాట్లాడుతూ త్వరలో జోనల్ మరియు సర్కిల్ స్థాయిలో తమతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




## తాళం దాచిన చోటే దొంగకు దొరికింది !

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.

**పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు**

అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం

### బాలానగర్ బీజేపీ శ్రేణులు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కి చెందిన అత్తికారి మల్లేష్, అర్జున్, రాజులు, సురేందర్, బాలస్వామి ముదిరాజ్, కుమార్ గౌడ్, అనిల్, నాగరాజు, వినోద్ సాగర్,నాగరాజు సాగర్ బిజెపి పార్టీతీర్థం ఉచ్చుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల మధు ఆధ్వర్యంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు జీడిమెట్ల రమేష్, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొత్తూరు రమేష్, శివరంజని, రూప, బల్వీందర్ సింగ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## 2026 వరల్డ్ అచివర్స్ అవార్డును అందుకున్న నాగరాజును అభినందించిన బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన ఐ ఎన్ టి యు సి, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు 2026 అందుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పార్టీ కార్యాలయంలో అవార్డు గ్రహీత కర్కనాగరాజు బండి రమేష్ ని బుధవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి పీజేఆర్ ఫౌండేషన్ కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మికమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్క నాగరాజుని అభినందించారు. దేశరాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకొవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారని వారు తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలి వారు నాగరాజు కి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్కపెంటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, తూము మనోజ్ కుమార్ , సంజీవరావు,సతీష్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## 28న జనగామలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం):**

బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఈ నెల 28 న జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 08:30 గంటలకు ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సేవాలాల్ ఉత్సవ కమిటీ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, అధ్యక్షులు అజ్మీర స్వామి నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. ఈ జయంతి ఉత్సవాలకు జనగామ నియోజకవర్గంతో పాటు స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల నుంచి బంజారా సోదరులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**బంజారా సర్పంచులకు సన్మాన కార్యక్రమం**

జిల్లాలో నూతనంగా గెలుపొందిన బంజారా సర్పంచులను, తండా గ్రామ పంచాయతీ ప్రతినిధులను ఈ వేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భానోత్ బిక్షపతి నాయక్, జాక్ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్, ఎల్ఎచ్పిఎస్ జిల్లా నాయకులు భూక్య జుమ్లాల్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొని, తండాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రంథాలయం విద్యార్థుల ఉన్నత చదువులకు, పోటీ పరీక్షలకు ఉపయోగపడాలి

### సర్పంచ్ నర్సింగ రామకృష్ణ


భవనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం): జిల్లా లోని లింఘాల ఘనపూర్ మండలం, నెల్లుట్ల గ్రామంలో ఉన్న గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్న దానిని పునరుద్ధరణ కోసం బుధవారం గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, పాలక వర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఆధునికరణ చేస్తున్న గ్రంథాలయంలో విద్యార్థులకు ఉన్నత చదువులకు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఆధునికరణ చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజు, వార్డు సభ్యులు గొరిగే సందీప్, నల్ల అజయ్, నల్ల విల్సన్, వంగ సతీష్,తాంద్ర భరత్, నాయకులు కుర్రేముల రమేష్ గౌడ్, చిట్ల తిరుమల రెడ్డి, శివరాత్రి ఎల్లయ్య, మారబోయిన ఉప్పలయ్య, కొమ్మ రాజుల నరసింహ, గొరిగే మధు, కడకంచి ఆంజనేయులు, జాస్లీన్ పాల్గొన్నారు.

# పసికందును హత్య చేసిన అగ్రకుల దృహంకారులను శిక్షించాలి

## కుమ్మెర గ్రామ ఘటన పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రజా సంఘాల నిరసనలో సీపీఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజు సాంబయ్య

**పాలకుర్తి ఫిబ్రవరి 24(ప్రభాత ఉదయం):**

తెలంగాణ యావత్ సమాజం తలదించుకునేలా నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన కుటుంబం దైవ దర్శనానికి వెళ్ళితే టికెట్ లేదనే నెపంతో ఆ కుటుంబం పైన దాడి చేసి నెలల పసి కందు మరణానికి కారణమైన అగ్రకుల దూరహంకురులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని సీపీఐ ఎం ఏల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కొమ్మెర ఘటనకు నిరసనగా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబ యజమాని గణేష్ అతని బంధువులతో పాటు ఆడవాళ్లను కూడా విచక్షణ లేకుండా బూతులు తిట్టి గదిలో వేసి బంధించి అత్యంత పాషవికంగా దాడి చేయడం అనాగరిక చర్యలకు పాల్పడిన దుండగులు నెలల పాపను కాళ్లపై వేసిన కనికరించకుండా నెలల పాపను అత్యంత పాశ వికంగా కాళ్లతో తన్ని ఆ పసిపాప మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అగ్రకుల దృహంకారులను తక్షణమే శిక్షించి అరెస్టు చేసి శిక్షించాలని సాంబయ్య డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లో రెడ్డిలంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయానా బంధువులు అవటం మూలంగానే పోలీసులు అరెస్టు చేయడానికి జింకుతున్నారన్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరుగుతున్న వేళ నిందితులు ఎంతటి వారైనా ప్రజాస్వామ్యం ముందు అందరూ సమానమే అన్న వాదనకు కట్టుబడి నిందితులను అరెస్టు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు




రజక సంఘం రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ సభ్య సమాజానికి తల్లిలాంటి సేవలు అందిస్తున్న రజక కులానికి దేవాలయంలో కూడా రక్షణ కరువైందని దేవాలయం సాక్షిగా రజకుల మీద దాడి చేసిన నిందితులను శిక్షించకపోతే మహిళ బట్టల్ని షాప్ చేయడమే కాదు మహిళలు పట్టి ఉన్న మనుషులను సాఫ్ట్ చేయడానికి కూడా వెనకాడ బొమ్మని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ ఎమ్మెల్యే వరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతు రజిత మాట్లాడుతూ ఒకపక్క దేశంలో హిందూ మతానికి ప్రమాదం జరిగిందనే భ్రమలు కల్పిస్తున్న హిందుత్వవాదులంతా హిందూ రజక కుటుంబం పై దాడి జరిగి పసికంతో మరణిస్తే హిందుత్వవాదులంతా ఎక్కడ భజన చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితులను శిక్షించాలని ఎస్సై లింగారెడ్డి కి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు రాములు నాయక్ సంఘీ వెంకన్న. ఎమ్మార్పీఎస్ నాయకులు జలగం నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య. సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు. అనుముల అంజిరావు. చిట్యాల సమ్మయ్య. పొలాస సోమయ్య. పొన్న యాకయ్య. ఏడవెల్లి దండయ్య. మార్కొండయ్య. సీపీఐ ఎం ఏల్ నాయకులు జీడీ సోమయ్య. మహంకాళి శ్రీనివాస్. కొనకటి కళింగరాజు. పెద్ది రాహుల్. తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ సంతోష్

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బి.యం. సంతోష్.








**గద్వాల జిల్లా ప్రతినిధిలిఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం)**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా కళాశాలలో ఇంటర్ పరీక్షలు నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు విద్యార్థుల హాజరు వివరాలు, నిఘా కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు , ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు కళాశాల ప్రాంగణంలోకి తీసుకురాకుండా ఖచ్చితమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిపై ప్రవేశ ద్వారం వద్దనే కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు అందుబాటులోనే ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్యమైన (కాన్ఫిడెన్షియల్) పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,డిఎస్పీ మొగలయ్య,పరీక్ష కేంద్రం సిబ్బంధి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలి: కలెక్టర్ సంతోష్

## వాహనదారులకు హెల్మెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం)**

ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం ఎదుట 'అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కేవలం నినాదం కాదని,ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం కుటుంబాలకు తీరని లోటని అందువల్ల ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం చలానా భయంతో కాదని,ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని,అతివేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సేఫ్టీ ఫస్ట్ఉ మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని ప్రతి ప్రయాణం జాగ్రత్తగా చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్రివ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి,ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని అతివేగం,నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణాలు అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. "మీరు సురక్షితంగా ఉంటేనే మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది"అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనం నడపాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నేటి నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని లేకుంటే అనుమతించడం జరగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొగలయ్య,సి.ఐ టంగుటూరి శ్రీను,ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు, పోలీస్ సిబ్బంది,వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష లో సిపిఎం కార్యదర్శి కనకారెడ్డి

# నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు పనులు చేస్తే అడ్డుకుంటాం

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

### జాతీయ రహదారి నిర్మాణంలో ఇండ్ల ప్లాట్లు కోల్పోతున్న ప్లాట్ల యజమానులు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం):**

జనగామ నుండి దుద్దెడ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 365 బి నిర్మాణంలో జనగామ పట్టణంలోని ఏకశిలా వద్ద ప్లాట్లను కోల్పోతున్న బాధిత ప్లాట్ యజమానులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎన్ హెచ్ రహదారి పనులు చేపడుతున్నారని, ఈపనులను అడ్డుకుంటామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత ప్లాటు యజమానులు రెండవ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి బుధవారం మద్దతు తెలిపి మాట్లాడుతూ జనగామ చుట్టుపక్కల గ్రామాల రైతులు పట్టణంలోని కార్మికులు, చిన్న ఉద్యోగులు వారి భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు కోసం పట్టణాలలో ప్లాటు కొనుక్కుంటే ఇయ్యాల రహదారుల అభివృద్ధి పేరుతోటి ప్లాట్లు జాగను గుంజుకుంటున్నారని, ప్రభుత్వం సరైన నష్టపరిహారం ఇవ్వడం లేదని, నష్టపరిహారం ఇచ్చినాకనే పనులు చేపట్టాలని భూసేకరణ చట్టంలో నిబంధనలు ఉన్నాయని 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలు తుంగలో తొక్కి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని అందుకోసం బాధితులకు నష్టపరిహారం ఇచ్చినాంకనే పనులు చేపట్టాలని లేకుంటే సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణకు దిగి బాధితుల పక్షాన నిలబడి పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిపిఎం నాయకులు పోతునూరి కనుక చారి, డివైఎఫ్ఐ నాయకులు మోకు విప్లవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మక్తల్‌లో రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో విజయం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం)**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో బిజ్వారం ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటుతూ ప్రథమ బహుమతిని సాధించారు. ఈ పోటీలలో నవనీత, జ్ఞానేశ్వరి అద్భుతమైన ఆటతీరుతో జట్టును విజయపథంలో నడిపించారు. విద్యార్థినుల ఈ విజయం పాఠశాలకి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనీల కుమారి విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పీఈటీ శరణ్య పాఠశాల సిబ్బంది విద్యార్థినులకు క్రీడా శిక్షణ అందించి ప్రోత్సహించారు. వారి కృషి ఫలితంగా ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచడంతో పాటు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.





# ఈనెల 27న గద్వాలలో మెగా జాబ్ డ్రైవ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**

మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మీనాక్షి సిపిడిసి మెంబర్స్ సాయి శామ్ రెడ్డి తెలిపారు. బుధవారం గద్వాలలోని ప్రియదర్శిని డిగ్రి మహిళ కళాశాలలో మెగా జాబ్ మేళా బ్రోచర్ ను వాళ్లు ఆవిష్కరించారు. ఈనెల 27ననిర్వహించు మెగా జాబ్ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు జస్ట్ డయల్, క్యాలిబర్, మెడిప్లస్ తస్సిన్ ముత్తూత్ ఫైనాన్స్ తదితర సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొననున్నాయి. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న మరియు డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు (ఏ గ్రూప్ అయినా) విద్యార్థులు ఈ జాబ్ మేళలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అదే రోజు అపాయింట్మెంట్ లెటర్ అందజేయబడును అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్, క్యారియర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ ఎం. సమత మరియు అధ్యాపకులు ఎం. దేవుజా, జగన్ మోహన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితారెడ్డి పీఏ శ్రీనివాస్ కుమార్తె
# రిసెప్షన్‌కు హాజరైన పలువురు ప్రముఖులు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ ఇంచార్జ్ కొలన్ సుభాష్ రెడ్డి,మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పీఏ శ్రీనివాస్ కుమార్తె రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్, హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిట్టిగారి నరేంద్రరావు, జీవన్దాస్,ఎడ్లకాడి సూర్యం, నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# కోకాపేట్‌లో మలబార్ గోల్డ్, డైమండ్స్ నూతన షోరూమ్ ప్రారంభం

**టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరణ..**

**స్థానిక నాయకులు,ప్రజల సమక్షంలో జరిగిన కార్యక్రమం**





**గండిపేట్,ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు,ఎమ్మెల్యే బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి కోకాపేట్‌లోని మలబార్ గోల్డ్ డైమండ్స్ నూతన షోరూమ్‌ను ప్రారంభించారు.స్థానిక నాయకులు,ప్రజలు,వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో ఆయన సంస్థ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కోకాపేట్ ప్రాంతంలో ఈ నూతన షోరూమ్ ప్రారంభం స్థానిక వ్యాపార రంగానికి మరింత ఊపిరి పోస్తుందని,గ్రాహకులకు నాణ్యమైన బంగారం,వజ్రాలు అందుబాటులో ఉండటం సంతోషకరమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంస్థ అభివృద్ధికి శుభాకాంక్షలు చెప్పి,ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.మలబార్ గోల్డ్ & డైమండ్స్ సంస్థ హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ షోరూమ్ ప్రారంభం మరింత ఆకర్షణీయంగా జరిగింది.కార్యక్రమంలో స్థానికులు,వ్యాపార సంఘాల నాయకులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

# రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు... విద్యకు కేటాయించాలి

**తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్**





**పాలకుర్తి,ఫిబ్రవరి 25(ప్రభాత ఉదయం):**

విద్యా రంగానికి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండుతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా శాఖ బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జనగామ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఎన్ ఎన్ రాజు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి ఆహ్వానం పలికారు. సమావేశంలో ఏ ఐ ఎఫ్ ఆర్ టి ఈ బాధ్యులు ఎ.నర్సింహారెడ్డి, విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కె.రవిచందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు సిహెచ్.రాజా రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, అధ్యాపక జ్వాల సంపాదకురాలు కళావతి, అడ్వకేట్ సాదిక్ అలీ, తెలంగాణ యుపిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి, బి.ఎడ్ ,డి.ఎడ్ ల అసోసియేషన్ బాధ్యులు రామ్మోహన్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షరీఫ్, టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంకుషావలి, జిల్లా పూర్వ అధ్యక్షులు లక్ష్మయ్య తదితరులు పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలలో అటు టీఆర్ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు బడ్జెట్లో నిధులు తగ్గించడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య 2021 -22లో 27 లక్షల ఉంటే అది ప్రస్తుతం 16 లక్షలకు పడిపోయిందని వచ్చే ఐదు సంవత్సరాలలో విద్యార్థుల సంఖ్య వేగంగా పడిపోయి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఒక్క శాతం కూడ మిగలరని వారు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని విద్యా బడ్జెట్ వెనుకబడిన రాష్ట్రాలైన రాజస్థాన్,బీహార్ కంటే తక్కువగాఉందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 15% కేటాయిస్తామని పేర్కొని 7.3% బడ్జెట్లో కేటాయించడం శోచనీయం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో 1267 ప్రొఫెసర్లు ఉండవలసిన చోట 936 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే యూనివర్సిటీ విద్య ఏ స్థాయిలో దిగజారిందో తెలుస్తుందని చెప్పారు. విద్యా బడ్జెట్ తక్కువగా ఉండడం వలన అవసరం ఉన్నన్ని గదులు లేని పాఠశాలలు 13వేల వరకు ఉన్నాయని, పక్కా కాంపౌండ్ గోడలు లేనివి 13వేల వరకు ఉన్నాయని,అలాగే దాదాపు 20వేల స్కూల్లో సగటున ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు.ఇటువంటి పరిస్థితులలో నాణ్యమైన విద్య అందడం అసాధ్యం అని వారు అన్నారు.2024 ఆసర్ రిపోర్ట్ ప్రకారం 8వ తరగతి విద్యార్థులు రెండవ తరగతి పుస్తకం చదవలేకపోతున్నారంటే తెలంగాణలో విద్యా ప్రమాణాలు అత్యంత వేగంగా తగ్గిపోతున్నా యని అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రంలోని చాలా పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులున్నా కూడా ఉపాధ్యాయులను నియమించకపోవడం దుర్మార్గమని చెప్పారు. రాబోయే బడ్జెట్లోనైనా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని వక్తలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి, శ్రీనివాసులు, అఫ్సర్, కుర్రముల యాదగిరి, లక్ష్మణ్ జి, రాజారెడ్డి, రాజయ్య , తోటరాజు, సత్తయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి25(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వా జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పేపర్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 14 పరీక్ష కేంద్రాలలో మొత్తం 4,539 మంది విద్యార్థులకు గాను 4,407 మంది విద్యార్థులు హాజరు కాగా 132 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకున్నారు. ఐదు నిమిషాలు అలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే అధికారులు లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్‌ను అమలు చేశారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు తమ ఇష్టదైవాల ఆలయాల్లో ఉదయాన్నే పూజలు చేశారు.



## ఖాజిపల్లిలో చిరుత సంచారంతో
# భయాందోళలలో స్థానికులు

**పటాన్ చెరు, ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం):**

చిరుత పులి సంచారంతో ఖాజిపల్లి గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. బుధవారం సాయంత్రం సమయంలో గ్రామ శివారులోని కొండలపై ఉన్న చిరుతను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి శివారు అటవీ ప్రాంతంలో చిరుత పులి ఇదివరకు ఓ పరిశ్రమలో సంచరించడంతో అటవీ శాఖ అధికారులు బంధించి జూకు తరలించారు. మళ్లీ గ్రామ శివారులోని కొండలపై ఉన్న సమయంలో చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి అటవీ శాఖ అధికారిణి షాహిన్ కు సమాచారం అందించారు. ఆందోళన లో ఉన్న స్థానికులను అప్రమత్తం చేసేందుకు దండోరా వేయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## తీగారం దుర్గమ్మ గుడిలో...
# దొంగల హల్ చల్

**పాలకుర్తి ఫిబ్రవరి 25 (ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని తీగారం గ్రామంలో తెల్లవారుజామున దుర్గమ్మ గుడిలో దొంగలు పడ్డారు దొంగలించిన హుండీ ఊర చెరువు మత్తడి దగ్గర పడవేసినారు సుమారు 30,000 రూపాయలు ఉన్నాయని గుడి చూసుకునే ముదిరాజులు కులస్తులు అంటున్నారు ఇదివరకు రెండుసార్ల గుడిలో చోరీ జరిగింది ఇలా జరుగుతున్న పట్టించుకున్న నాధుడే లేరు గ్రామాలలో పోలీస్ గస్తీ వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608